క్లుప్తంగా

ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుక

నిజామాబాద్ సిటీ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్ కేక్ కట్ చేశారు. 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనెల 21న హమాలీ వర్కర్స్ యూనియన్ మహాసభలు



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ : తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ మహాసభను విజయవంతం చేయాలని టీయూసీఐ నాయకులు కోరారు. శనివారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ముష్క సుధాకర్ మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 21న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో దాదాపు 3 లక్షలకు పైగా వివిధ రంగాల్లో హమాలీ – మిల్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరికి కనీస వేతనం అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎం.వెంకన్న, డి.కిషన్, బి.మురళి, మోహన్, సాయన్న, అశోక్, సుమన్, గంగాధర్, లాలయ్య పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇందల్వాయి: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు యాదగిరి సంతాప సభ పోస్టర్లను పార్టీ నాయకులు మల్లాపూర్ గ్రామంలో శనివారం ఆవిష్కరించారు. సుదీర్ఘ కాలం పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసి ఆదర్శ కమ్యూనిస్టుగా యాదగిరి పేరుగాంచరన్నారు. సంతాప సభను జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు, సభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావాలని పార్టీ డివిజన్ సహా కార్యదర్శి సాయగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, సంగయ్య, నారాయణ, సాయిలు,లక్ష్మి,గంగామణి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యుత్ ఫీడర్ ఏర్పాటు

ఇందల్వాయి: డిచ్‌పల్లి డివిజన్‌లో గన్నారం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌శాఖ ఎస్‌ఈ రవీందర్ ఆదేశాల మేరకు మేఘ్యానాయక్ తండాకు ప్రత్యేక విద్యుత్ ఫీడర్‌ని శనివారం ఏర్పాటు చేసినట్లు ఏఈ పండరినాథ్ శనివారం తెలిపారు. వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఫీడర్ ఏర్పాటు చేశామన్నారు. టెక్నికల్ డీఈ రమేష్, ఏడీఈ శ్రీనివాస్, డీఈ ఉత్తం జాడే తదితరులున్నారు.

స్నేహ సొసైటీలో వార్షిక సాధారణ సభ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని మారుతీనగర్‌లో గల స్నేహ సొసైటీలో శ్రీ రాజరాజేశ్వరి మహిళా సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ (సీబీవో) వార్షిక సాధారణ సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌గౌడ్, న్యూరో సైకియాట్రిస్ట్ రవితేజ, సభ్యులు వీరేశం, నవీన్, హెచ్‌ఐవీ జిల్లా కోఆర్డినేటర్ రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, ఎస్సీ కాలనీలను బాగు చేసుకుందాం



రెంజల్(బోధన్): వ్యవసాయ రహదారులు, ఎస్సీ కాలనీలను ముందుగా బాగు చేసుకుందామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ పేర్కొన్నారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కూనేపల్లి, బాగేపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సమస్యల పై చర్చించి వారు ప్రతిపాదించిన పనుల వివరాలను నమోదు చేసుకుంటున్నారు. నాయకులు సాయరెడ్డి, దనుంజయ్, జావీద్, సాయిబాబగౌడ్, చుంచుల రాములు, సాయిలు, రొడ్డ లింగం, ఒడ్డెక్క మోహన్, సురేందర్‌గౌడ్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మరక్షణకు సేవాలాల్ మహరాజ్ కృషి

- సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలి
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



సేవాలాల్ మహరాజ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: హిందూ ధర్మ పరిరక్షణకు సంత్ సేవాలాల్ మహరాజ్ చేసిన కృషి మరువలేనిదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి పురస్కరించుకొని బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఇంద్రాపూర్ సంతోష్‌నగర్‌లో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా భోగ్ బండార్ నిర్వహించి, సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 18వ శతాబ్దంలో క్రిస్టియన్ మిషనరీలు, మరోవైపు నిజాం మత మార్పిళ్లు చేస్తుంటే.. వారికి వ్యతిరేకంగా బంజారా జాతిని ఏకం చేశాడన్నారు.సేవాలాల్ చూపిన మార్గంలో యువత నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, గిరిజన మోర్చా నాయకులు సుందర్ సింగ్ రాథోడ్, మండల అధ్యక్షులు నాగరాజు, మాజీ కార్పొరేటర్ నారాయణ, ప్రభాకర్, కిరణ్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ సామాజిక, మత సంస్కర్త : బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్

సుభాష్‌నగర్: గిరిజన జాతిని సన్మార్గంలో నడిపించిన గొప్ప మహానుభావుడు, సామాజిక, మత సంస్కర్త సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి పేర్కొన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఓం సింగ్, నరేందర్, సరిచంద్, జగత్ సింగ్, నాగరాజు, ఇప్పకాయల కిషోర్, పద్మారెడ్డి, నాయిడి రాజన్న, సుదీప్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దినేష్, నాయకులు

ధర్పల్లి: ధర్పల్లి మండలంలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బంజారాల నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనులు అందరు కలిసి భోగ్ బండార్ నిర్వహించారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు ముషీర్ నగర్, పందిమడుగు, వర్జన్ తండా తదితర గ్రామాల్లో సేవాలాల్ జయంతిని గిరిజనులు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భోగ్ బండార్ నిర్వహించారు. డీసీసీ కార్యదర్శి చందర్‌నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, ట్రాన్స్‌కో డీఈ ఉత్తంజాడే, ఏఈ చంద్రశేఖర్, బంజారా సేవా సంఘం నాయకులు బాలకిషన్, లక్ష్కర్, రాజునాయక్, జగన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి

టీజీఎస్పీ ఏడో బెటాలియన్‌లో..

డిచ్‌పల్లి: బంజారా ల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ చూపిన అధ్యాత్మిక బాటలో ముందుకు సాగాలని టీజీఎస్పీ ఏడో బెటాలియన్ (డిచ్‌పల్లి) అధికారులు సూచించారు. శనివారం బెటాలియన్ సమీపంలోని సేవాలాల్ మహరాజ్ మందిరం లో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. భోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.



ధర్పల్లిలో ..



సిరికొండలో ..



డిచ్‌పల్లి ఏడో బెటాలియన్‌లో..

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ధర్పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



సిరికొండలో..

ధర్పల్లి: మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను అనుసరించాలని ప్లకార్డులు ప్రదర్శించారు. మైనర్‌లు వాహనాలు నడపరాదని, బైకులు నడిపేవారు హెల్మెట్లు ధరించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాలకు చెందిన విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు, ట్రాక్టర్లు, ట్రాలీలు, లారీలకు రేడియం రెఫ్లెక్టర్ స్టిక్కర్లను విద్యార్థులు అతికించారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. తహసీల్దార్ రవీందర్‌రావు, ఏంఈవో రాములు, కానిస్టేబుళ్లు హరీష్, శంకర్, హెచ్‌ఎం రాజేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు హేమలత, సాయన్న, ప్రశాంత్, ప్రియ, పీడీ కిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీ చేపడుతున్న సీఆర్పీలు

నిజామాబాద్‌అర్బన్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్పీల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నగరంలో సమగ్రశిక్ష ఉద్యోగులు కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. మెదక్ జిల్లా చేగుంట మండలంలో పని చేసే సీఆర్పీలు రమేశ్, శ్రీనివాస్ కాంపెక్స్ సమావేశానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరలని వారు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా సమగ్రశిక్ష ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా నిశిత స్కూల్ వార్షికోత్సవం



ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యం

నిజామాబాద్‌అర్బన్: నగరంలో నిశిత ఇంటర్నేషనల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రమాదేవి విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలన్నారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సాయిలు, పాఠశాల చైర్మన్ నిఖిల్, చీఫ్ ప్యాట్రన్ వినయ్, డైరెక్టర్ పూజ, కో–ఆర్డినేటర్ రాజు, ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులున్నారు.

పోస్టల్ సర్వీస్‌ను ప్రైవేటీకరించొద్దు



నిరసన తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

నిజామాబాద్ రూరల్: పోస్టల్ సర్వీస్‌ను ప్రైవేటీకరణ చేయొద్దని పోస్టాఫీస్ ఉద్యోగి మొగిలయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ పిలుపు మేరకు హెడ్ పోస్టు ఆఫీస్ ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన పోస్టు ఆఫీస్ యాక్ట్ 2023ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. (యుపీఎస్) పెన్షన్ విధానం కాకుండా పాత పెన్షన్ (ఓపీఎస్) అమలు పర్చలన్నారు. కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు మొయినుద్దీన్, ఇక్బాల్, చంద్రశేఖర్, నవీన్, ప్రవీణ్, వేణుగోపాల్, దేవేందర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు సంస్కృతికి నిదర్శనం



జన్నెపల్లిలోని శివాలయంలో మాట్లాడుతున్న మాధవానంద సరస్వతి స్వామీజీ

రెంజల్/నవీపేట్: సనాతన హైందవ ధర్మానికి, సంస్కృతికి ఆలయాలు నిదర్శనమని రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు. నవీపేట్ మండలం జన్నెపల్లిలోని పురాతన శివాలయం జీర్ణోద్ధరణ పనులను మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావ్ అధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం ఆలయ జీర్ణోద్ధరణ పనులను పీఠాధిపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలను సంరక్షించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రచ్చ సుదర్శన్‌తో పాటు పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ రావ్‌ను గ్రామస్తులు సన్మానించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న జన్నారపు రాజేశ్వర్

ఆర్మూర్‌టౌన్ : పెండింగ్‌లో ఉన్న రూ.8,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో పీడీఎస్‌యూ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు పూర్తయిన సర్టిఫికెట్లు కాలేజీలోనే ఉన్నాయన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే, వేలాది మంది విద్యార్థులతో 'చలో హైదరాబాద్' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యాక్రమంలో ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి హుస్సేన్, నాయకులు రాహుల్, కళ్యాణ్, పవన్, సాయి, రహమాన్, నిశాంత్, అక్షయ్, రిషి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలి



అంక్సాపూర్ హైస్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు

వేల్పూర్: ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలని భీమ్‌గల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో స్వర్ణలత పేర్కొన్నారు. వేల్పూర్ మండలం అంక్సాపూర్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆడ పిల్లల లింగనిష్పత్తిని పెంచాలని, శిశు భ్రూణ హత్యలు ఆపాలని తెలిపారు. బేటీ బచావో,బేటీ పడావో పది సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, బాలల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, సౌమ్య, స్రవంతి, సునీత, అంక్సాపూర్ హెచ్‌ఎం మల్లీశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనపై కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారని అభ్యర్థి దేవతి శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఈ నెల 10న కరీంనగర్‌లో కలెక్టరేట్‌కు కారులో వెళ్తుండగా ఆర్టీసీ వర్క్‌షాప్ ప్రాంతంలో కారును అడ్డగించి, కించపర్చేలా దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతి ప్రతం అందజేశానన్నారు.

హైకోర్టు జడ్జి నందను కలిసిన 'బార్' న్యాయవాదులు

ఖలీల్‌వాడి: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందను నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జస్టిస్ నంద తన కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ సాయిబాబా దర్శనానికి అజంతా ఎక్స్ ప్రెస్ రైల్లో వెళ్తూ నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో కొద్దిసేపు ఆగారు. జడ్జిని బార్ ప్రతినిధి బృందం కలిశారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయకృష్ణ, మహమ్మద్ షాదుల్లా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్, గంగోని శుభం,విశ్వక్ సేన్, బాలాజీ, సీనియర్ న్యాయవాది ఆశ నారాయణ తదితరులున్నారు.

యువస్టార్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన శ్రీకాంత్

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో శనివారం యువస్టార్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా ఇరమొల్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా మోతె రాజేందర్, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శిగా శేరు రాజ నర్సయ్య, స హాయ కార్యదర్శిగా కుర్మ గంగాధర్, సలహాదారులుగా కుర్మ సురేష్, కుమ్మరి గంగాధర్, రాజు,గణేష్, చిన్ని, ప్రమోద్ ఎన్నికయ్యారు.

పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నిజామాబాద్ రూరల్: మండలంలోని అనంత మల్కాపూర్(ఏ) గ్రామంలో కొలువైన అనంత పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా అనంతగిరి గ్రామం నుంచి ఉత్సవ విగ్రహలను మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో కొండ మీదకు తీసుకువచ్చారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు పురోహితులు అంకురార్పణ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ నెల 20వరకు ఉత్సవాలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐడీసీఎంఎస్ అధికారులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో శనివారం ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఐడీసీఎంఎస్ మేనేజర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే కందులు విక్రయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న క్వింటాల్‌కు రూ.7,550 మద్దతు ధరను పొందాలన్నారు. ఈకార్యాక్రమంలో ఏబీఎం చిన్నా, జయప్రకాష్, సిబ్బంది శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

దర్గా స్థలానికి రక్షణ కల్పించాలి

నిజామాబాద్‌అర్బన్ : నగరంలో కంఠేశ్వర్ దర్గా స్థలానికి రక్షణ కల్పించాలని శనివారం ఎంఐఎం నాయకులు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతి పత్రం సమర్పించారు. దర్గాకు చెందిన స్థలంలో అక్రమంగా మొరం తవ్వుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఫయజ్, షకీల్ అహ్మద్ తదితరులున్నారు.

సమాచారం..

నేడు గౌరైపాటి మాధవరావు సంస్మరణ సభ

నిజామాబాద్ సిటీ : హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గౌరైపాటి మాధవరావు సంస్మరణ సభ ఆదివారం నిర్వహించనున్నట్లు శనివారం పౌరహక్కుల నాయకులు తెలిపారు.ఈకార్యక్రమానికి రిటైర్డు జడ్జి సుదర్శన్, సీనియర్ జడ్జి నందిగం కృష్ణారావులు ముఖ్య అతిథిలుగా హాజరుకానున్నారు. కవులు, కళాకారులు రాసిన సంస్మరణ పుస్తకాలను సభలో విడుదల చేయనున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,300	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	82,230	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	120
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	110
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)- 11.00, 1.40, 10.20 తండేల్(తెలుగు)-4.35, 7.30
స్క్రీన్-2	లైలా(తెలుగు)-11.00,1.40,7.20, 10.20 ఛావా(హిందీ)-4.30
స్క్రీన్-3	బ్రహ్మ ఆనందం(తెలుగు)-11.00, 4.30 ఆరెంజ్(తెలుగు)- 1.40 కెప్టెన్ అమెరికా(తెలుగు)-4.30 తండేల్(తెలుగు)- 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కెప్టెన్ అమెరికా(తెలుగు)-10.45, 7.20 లైలా(తెలుగు)-1.25 తండేల్(తెలుగు)-4.15, 10.00
స్క్రీన్-2	ఛావా(హిందీ)-10.00, 4.00, 10.25 కెప్టెన్ అమెరికా(3డీ తెలుగు)-1.20 తండేల్(తెలుగు)-7.25
స్క్రీన్-3	తండేల్(తెలుగు)-10.30 నిదురించు జహాపన(తెలుగు)-1.35 లైలా(తెలుగు)-4.10 ఛావా(హిందీ)-7.00 సనమ్ తేరి కసమ్(హిందీ)-10.20
స్క్రీన్ -4	తల(తెలుగు)-10.55 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-1.35, 7.40 - బ్రహ్మ ఆనందం(తెలుగు)-4.35 లైలా(తెలుగు)-10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	లైలా (తెలుగు)
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)